


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
గుంటూరు పల్నాడు
ఆదివారం 15 జూన్ 2025 - పేజీలు 8




# వామ్మో..జూన్..!

- తల్లిదండ్రుల్లో మొదలైన ఆందోళన
- చదువుకోసం అప్పుల వేట
- కార్పొరేట్ బడుల్లో భారీగా ఫీజుల పెంపు
- భారంగా మారిన స్కూల్ ఫీజుల బాదుడు
- బెంబేలెత్తిపోతున్న విద్యార్థుల తల్లిదండ్రులు

బడిగంట మోగింది. ఇన్నిరోజులు ఆటాపాటల్లో మునిగిన విద్యార్థులు నిన్నటి నుండి బడిబాట పట్టారు. ఈనెల 12న బడులు తెరుచుకున్నాయి. దీంతో తల్లిదండ్రుల్లో టెన్షన్ మొదలైంది. జూన్ అంటేనే భయపడుతున్నారు. ప్రైవేట్ పాఠశాలల యాజ మాన్యాలు ఫీజులను అడ్డగోలుగా పెంచుతూ విద్యార్థుల తల్లి దండ్రులపై తీవ్ర భారం మోపుతున్నాయి. డబ్బే ధ్యేయంగా విద్యా విలువలను తుంగలోకి తొక్కుతూ తల్లిదండ్రులను పీల్చిపిప్పి చేస్తున్నాయి.. చదువు చెప్పిన చెప్పకపోయినా చిన్నారుల భుజాలు కాయలు కాసేలా బండెడు పుస్తకాలు అంటగడుతూ ప్రైవేటు పాఠశాల యాజమాన్యం వేలాది రూపాయలు పుస్తకాలకు వసూలు చేస్తోంది. దీనిపై విద్యాశాఖ అధికారుల నిఘా పూర్తిగా లోపించింది.

3లో..

- గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో

## వాహనాల రాకపోకలకు ప్రత్యామ్నాయ ఏర్పాటు చేయండి

- అధికారులను ఆదేశించిన కేంద్ర మంత్రి పెమ్మసాని
- శంకర్ విలాస్ ఆర్ఓబి పనులు త్వరలో ప్రారంభం
- ప్రత్యామ్నాయ రహదారుల పరిశీలన

**గుంటూరు నగరపాలక సంస్థ, మేజర్ న్యూస్**

గుంటూరు నగరానికి కీలకమైన శంకర్ విలాస్ ఆర్ఓబి పనులు అతి త్వరలో ప్రారంభం కానున్నందున, పనుల ప్రజలు, వాహనాల రాకపోకలకు ఇబ్బందులు రాకుండా ప్రత్యామ్నాయ రహదారులను సిద్దం చేస్తున్నామని కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్స్ శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. శనివారం శంకర్ విలాస్ ఆర్ఓబికి ప్రత్నామ్యాయ రహదారుల పరిశీలనలో భాగంగా నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర , కమిషనర్ పులి శ్రీనివాసులు, తూర్పు నియోజకవర్గ శాసన సభ్యులు నసీర్ అహ్మద్, జిఎంసి అధికారులతో కలిసి ఇన్నర్ రింగ్ రోడ్ నుండి రెడ్డిపాలెం రోడ్, సంజీవయ్య నగర్ గేటు నుండి నెహ్రూ నగర్ గేటు వరకు, 3 వంతెనలు, శారదా కాలనీ రోడ్, కంకరగుంట ఆర్యుబి, కృష్ణ



నగర్ రోడ్ లను పరిశీలించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ శంకర్ విలాస్ వంతెన పనులు జరుగుతున్న కాలంలో ప్రజల రాకపోకలకు ఇబ్బంది లేకుండా ప్రణాళికాబద్దంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఇప్పటికే పలు

మిగతా 3లో

## గుంటూరు గాంధీ పార్క్‌లో 16న యోగా కార్యక్రమం



**గుంటూరు, మేజర్ న్యూస్ :**

అంతర్జాతీయ యోగా దినోత్సవం (జూన్ 21) సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన యోగాంధ్ర 2025లో భాగంగా గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలోని చారిత్రాత్మకమైన, జాతిపిత మహాత్మా గాంధీ నడియాడిన

మిగతా 3లో

# లోకేష్ పై ఆరోపణలు నిరూపిస్తే రాజీనామాకు సిద్ధం

- తల్లుల సంతోషమే ప్రభుత్వానికి ఆశీర్వాదం
-తల్లికి వందనం నిధుల అమలుతో రాష్ట్రంలో సంబరాలు
- యువ నాయకులు నారా లోకేష్ పై చౌకబారు విమర్శలను సహించం
- గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్




**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

తల్లుల సంతోషమే కూటమి ప్రభుత్వానికి ఆశీర్వాదం అని తల్లికి వందనం నిధులు జమతో రాష్ట్రంలో సంతోషాలు వెల్లి విరిశాయని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అన్నారు. రాష్ట్రంలో రూ.10,700 కోట్లు తల్లికి వందనం నిధులు జమైన సందర్భంగా శనివారం గుంటూరు తూర్పు ఎమ్మెల్యే కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర చరిత్రలోనే ఎంత మంది పిల్లలకైనా తల్లికి వందనం అమలు చేసిన ఘనత సీఎం చంద్రబాబు నాయుడుకే దక్కుతుందని చెప్పారు. గతంలో ఒక ఇంట్లో ఇద్దరు, ముగ్గురు పిల్లలు ఉంటే ఒకరికి మాత్రమే చదువుకోవాలని చెప్పడం గత వైఎస్ఆర్ సీపీ ప్రభుత్వ దుర్మార్గపు చర్య అని విమర్శించారు. ప్రస్తుతం కుటుంబంలో ఎంత మంది పిల్లలు ఉన్నా వారికి తల్లికి వందనం అమలు చేశామని, ఇది కూటమి ప్రభుత్వ నిబద్ధతకు, చిత్తశుద్ధికి నిదర్శనమని చెప్పారు. యువ నాయకులు, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో విద్యా వ్యవస్థలో సమూల మార్పులకు శ్రీకారం చుట్టారని, ఇది రాష్ట్ర భవిష్యత్తుకు సోపానంగా మారుతుందని తెలిపారు. గత ప్రభుత్వంలో అమ్మఒడి నిధులపై కూడా లెక్కాపత్రం లేదని, ఇది విద్యావ్యవస్థ పట్ల వైఎస్ఆర్ సీపీ ప్రభుత్వానికి ఉన్న నిర్లక్ష్య ధోరణి అని విమర్శించారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యా ప్రమాణాలు పెంచేందుకు, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు ప్రత్యేకమైన ప్రణాళికతో ముందుకు వెళుతున్నారని చెప్పారు. అయితే వైసిపి నాయకులు తల్లికి వందనం నిధుల్లో 2000 నారా లోకేష్ అకౌంట్లో కి వెళ్లాయని విమర్శించడం వారి చౌకబారు విధానాలకు నిదర్శనమని మండిపడ్డారు ఇది నిరూపిస్తే రాజీనామా చేయడానికి సిద్ధంగా ఉన్నామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ పేర్కొన్నారు.

కేవలం తల్లికి వందనమే కాదని, ప్రభుత్వ పాఠశాలలో సన్నబియ్యంతో మధ్యాహ్న భోజన పథకం అమలు చేస్తున్నామని తెలిపారు. రాధాకృష్ణన్ విద్యార్థి కిట్ల పంపిణీ ద్వారా విద్యా ప్రగతికి బాటలు వేశామన్నారు.

## బంగారపు గొలుసులు అపహరించే వ్యక్తి అరెస్ట్

- వివరాలు వెల్లడించిన ఎస్పీ



**గుంటూరు జిల్లా క్రైమ్, మేజర్ న్యూస్:**

వృద్ధ మహిళలనే లక్ష్యంగా చేసుకుని బంగారు చైన్ల స్నాచింగ్ కు పాల్పడుతున్న దొంగను శనివారం నేర విభాగం పోలీసులు అరెస్ట్ చేశారు. అతని నుంచి సుమారు రూ.30 లక్షల విలువైన 300 గ్రాముల బంగారు ఆభరణాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. గుంటూరు జిల్లా పోలీస్ కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన మీడియా సమావేశంలో అరెస్ట్ వివరాలను జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ విలేకరులకు తెలిపారు. ఆయన మాటల్లోనే...పాత గుంటూరు స్టేషన్ పరిధి పొన్నూరు రోడ్డుచెందిన షేక్.అమీర్ బేగ్ఏ జోహారీ... దొంగిలించిన ద్విచక్ర వాహనాన్ని ఉపయోగించి ఒంటరిగా చైన్ స్నాచింగ్ కు పాల్పడుతూ ఉంటాడు. ఎవరూ గుర్తు పట్టకుండా ముఖానికి ముసుగుతో తిరుగుతూ ప్రతి పది, పదిహేను రోజులకు ఒకసారి దొంగతనం చేసే ప్రదేశంలో రెక్కీ చేస్తాడు. మధ్యాహ్న సమయంలో ఒంటిరిగా వెళ్తున్న వృద్ధ మహిళలే లక్ష్యంగా బంగారు చైన్ల ను అపహరిస్తాడు. ఇతనిపై ఇప్పటికే 22 చైన్ స్నాచింగ్ కేసులు, ఒక హత్య కేసు ఉంది. 2016 సంవత్సరంలో ఇతనిపై పాత గుంటూరు పోలీసులు సస్పెక్ట్ షీట్ నమోదు చేశారు. ఇటీవల పట్టాభిపురం పోలీస్ పరిధిలో ఒంటరిగా వెళ్తున్న ఒక మహిళ మెడలో నుండి ఎవరో గుర్తు తెలియని వ్యక్తి బంగారు చైన్ తెంపుకుని పారిపోయాడు.

బాధితురాలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టడం జరిగింది. గతంలో అతనిపై పట్టాభిపురం, అరండల్ పేట, కొత్తపేట, లాలాపేట, పాతగుంటూరు పోలీస్ స్టేషన్ పరిదిలో సుమారు 22 చైన్ స్నాచింగ్ కేసులు నమోదయినాయి. ఈ కేసును అదనపు ఎస్పీ సుప్రజా ఆధ్వర్యంలో విజయవంతంగా ఛేదించారు. కేసులో ప్రతిభ కనబరిచిన అదనపు ఎస్పీ(క్రైమ్స్) కే.సుప్రజ, సీఐలు జె.అనురాధ, ఎం.డి.ఖాజా అల్తాఫ్ హుస్సేన్, బి. శ్రీనివాసరావు, పట్టాభిపురం పోలీస్ స్టేషన్ సిఐ జి.వెంకటేశ్వర్లు సిబ్బంది లను ఎస్పీ అభినందించారు.

## మెగా వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

- ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి

**మాచర్ల మేజర్ న్యూస్ :-**



మాచర్ల నియోజకవర్గ ప్రజల ఉచిత వైద్య సేవల కోసం కారంపూడి మండలం కేంద్రం, బ్రహ్మనాయుడు జిల్లా పరిషత్ పాఠశాల నందు ఉన్నం హాస్పటల్స్, పిడుగురాళ్ల, ఆర్క్ హాస్పటల్,గుంటూరు వారి సౌజన్యంతో ఆదివారం నిర్వహించే ఉచిత మెగా వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని స్థానిక శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి శనివారం ఓ ప్రకటనలో తెలియజేశారు. ఈ వైద్య శిభిరం ప్రారంభోత్సవానికి ముఖ్య అతిధులుగా నరసరావుపేట ఎంపీ లావు శ్రీ కృష్ణదేవరాయలు హాజరై, ప్రారంభిస్తారని ఆయన పేర్కొన్నారు. ఉదయం 9 గంటల నుంచి ప్రారంభమయ్యే ఉచితంగా మందులు అందించబడునని ఆయన వెల్లడించారు. ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగపర్చుకోవాలని ఆయన కోరారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు

**తాడేపల్లి,మేజర్ న్యూస్:**

మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని తాడేపల్లి సిఐ బత్తుల కళ్యాణ రాజు వాహనదారులను హెచ్చరించారు. శనివారం సాయంత్రం తాడేపల్లి వారధి సమీపంలో జాతీయ రహదారిపై డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మద్యం సేవించిన వారి వాహనా లను స్టేషన్ కు తరలించారు. ద్విచక్ర వాహనాల రికార్డులను పరిశీలించారు. వాహనానికి సంబంధించి రికార్డులు సరిగ్గా లేకపోయినా, డ్రైవింగ్ లైసెన్స్ లేకపోయినా, ఇన్సూరెన్స్ ప్రీమియం చెల్లించకపోయినా తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తాడేపల్లి ఎస్సై ఎస్ కే ఖాజావలి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## నకరికల్లు మండలంలోని అంతర్జాతీయ యోగా కార్యక్రమం

**నకరికల్లు, మేజర్ న్యూస్ :**



అంతర్జాతీయ యోగాలో భాగంగా డెమో యోగా కార్యక్రమాన్ని మండలంలో అన్ని సచివాల యాల్లో పెద్ద ఎత్తున మహిళలతో, ప్రజలతో యోగా కార్యక్రమాన్ని నిర్వహించిన ఎంపీడీఓ కాశయ్య . ఈ కార్యక్రమంలో డి పి ఎం శ్రీనివాస్ డిప్యూటీ ఎంపీడీఓ ప్రసాద్ ,మండల పరిషత్ సిబ్బంది ప్రసాద్ , కరిముల్ల ,వెలుగు సిబ్బంది కనకారావు ,వి ఓ ఏ లు,మహిళలు,వ్యవసాయ శాఖసిబ్బంది,సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నీట్ 2025 ఫలితాలలలో శ్రీ చైతన్య ప్రభంజనం

- 195 మందికి పైగా మెడికల్ సీట్లు సాధించేలా ర్యాంకులు
- శ్రీ చైతన్య విద్యాసంస్థల ఎగ్జిక్యూటివ్ ఏజియమ్ దుర్గా ప్రసాద్

**గుంటూరు సిటీ, మేజర్ న్యూస్ :**



ప్రభుత్వం ప్రకటించిన నీట్ 2025 ఫలితాలలో శ్రీ చైతన్య విద్యాసంస్థలలో ఆల్ ఇండియా కేటగిరిలో 1, 5, 6, 8, 10 ర్యాంకులు వచ్చాయని శ్రీ చైతన్య విద్యాసంస్థల ఎగ్జిక్యూటివ్ ఏజియమ్ దుర్గా ప్రసాద్ తెలిపారు. తమ సంస్థ నుండి195 మందికి పైగా విద్యార్థినీ విద్యార్థులకు మెడికల్ సీట్లు సాధించే ర్యాంకులు వచ్చినట్లు వారు వెల్లడించారు. గుంటూరు జోన్ నుండి అన్ని కేటగిరిలలో కలిపి ఎం అరవింద్ (1201111084) 13 వ ర్యాంకు , జె శ్రీ కీర్తన (1201111151) 109వ ర్యాంక్ , ఎం రోహన్ (1201110177) 133వ ర్యాంక్ , షేక్ నిహాల్ పర్వీజ్ (1208101526) 180వ ర్యాంక్, జి లక్ష్మి దివ్య శ్రీ (1201113317) 187వ ర్యాంక్, సి హెచ్ రీతిక రెడ్డి (1201102130) , కె సిరి వెన్నెల (1201101125) 847వ ర్యాంక్ , వి లిదియా జాస్మిన్ పౌలు (1201113477) 976వ ర్యాంకు లతో పాటుగా 5000 లోపు 41 మంది, 10000 లోపు 83 ర్యాంకులు సాధించారన్నారు. మొత్తం గా 195 మందికి పైగా విద్యార్థినీ విద్యార్థులకు మెడికల్ సీట్లు సాధించే ర్యాంకులు వచ్చినట్లు వారు వెల్లడించారు. ఈ ర్యాంకులు సాధించిన విద్యార్థులను అకడమిక్ డైరెక్టర్ బొప్పన సుష్మ అభినందించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎగ్జిక్యూటివ్ ఏజియమ్ దుర్గా ప్రసాద్, డీన్స్ కిషోర్ కుమార్, చంద్రశేఖర్,క్రిష్ణ, అసోసియెట్ డీన్ హరిబాబు, ఏజియమ్ ఎల్ టి సి శ్రీనివాస్అన్ని క్యాంపస్ల ప్రిన్సిపల్స్ ర్యాంకులు సాధించిన విద్యార్థినీ విద్యార్థులకు, వారి పేరెంట్స్ కు, ఆధ్యాపకులకు అభినందనులు తెలియజేసినారు.

## కిట్స్ లో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు




గుంటూరు, మేజర్ న్యూస్: గుంటూరు శివారు కె.కె.ఆర్ అండ్ కె.ఎస్.ఆర్ ఇన్ స్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్ (కిట్స్ కళాశాల)లో గ్రాడ్యుయేషన్ డే వేడుకను శనివారం ఘనంగా నిర్వహించారు. 2021-25 విద్యా సంవత్సరం పూర్తిచేసుకున్న ఇంజనీరింగ్ పట్టభద్రులకు ఈ సందర్భంగా పట్టాలను ప్రధానం చేశారు. ఈ వేడుకకు కృష్ణా యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ రామ్ జీ కోనా, డాక్టర్ కె.శోభన్ బాబు ప్రొఫెసర్, జే.ఎన్టీ.యూ.కే యూనివర్శిటీ ఆఫ్ కాలేజ్ అఫ్ ఇంజనీరింగ్, నరసరావుపేట ముఖ్య అతిధులుగా హాజరైనారు.

## పట్టణ సీఐకు బీజేపీ నేతల సత్కారం

**మంగళగిరి, మేజర్ న్యూస్:**

పట్టణ సీఐ గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన కొమ్మనబోయిన వీరాస్వామిని బీజేపీ నేతలు శనివారం మర్యాదపూర్వకంగా కలిసి దుశ్శాలువాతో సత్కరించారు. గుంటూరు జిల్లా బీజేపీ ఓబీసీ అధ్యక్షులు తుల్లిమిల్లి రామకృష్ణయాదవ్ ,మంగళగిరి పట్టణ అధ్యక్షులు మునగాల నాగేశ్వరావు, కొక్కిరాల యశోద కృష్ణ, గుంటూరు జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శి బుద్ధంటి రవికిరణ్, గుంటూరు జిల్లా ఓబీసీ కార్యదర్శి పడమటి రాధాకృష్ణ, ఓ బి సి జిల్లా గీత సెల్ కన్వీనర్ మొండి వీరబాబు, మంగళగిరి పట్టణ ప్రధాన కార్యదర్శి, జొన్నాదుల బిక్షారావు తదితరులు పట్టణ సీఐ వీరాస్వామి ని సత్కరించిన వారిలో ఉన్నారు.



# వామ్మో..జూన్..!



వేసవి సెలవులు ముగిశాయి. ఆటాపాటల్లో మునిగిన విద్యార్థులు బడిబాట పట్టారు.. ఈనెల 12 వ తేదీన పాఠశాలలు తెరుచుకున్నాయి. దీంతో తల్లిదండ్రుల్లో టెన్షన్ మొదలైంది. జూన్ నెల పేరు వింటేనే హడలి పోతున్నారు. ఇప్పుడిప్పుడే తొలకరి వర్షాలు కురియడం...

ఇదే సమయంలో ఎరువులు, విత్తనాల కొనుగోలుకు పెట్టుబడి.. ఇదే సమయంలో పిల్లలను బడుల్లో చేర్పించడం, పిల్లల ఫీజులు, పుస్తకాలు, డ్రెస్సులు, ఇతర సామగ్రి కొనుగోలు వంటి విషయాల్లో ఆందోళనతో ఉన్నారు. ఇద్దరు, ముగ్గురు పిల్లలు ఉన్న తల్లిదండ్రులు చదువుల ఖర్చుల లెక్కులేసుకుంటున్నారు. ప్రైవేట్ పాఠశాలు, కార్పొరేట్ స్కూళ్లలో అడ్డూ అదుపు లేకుండా పెరిగిన ఫీజులను చూసి జడుసుకుంటున్నారు.

### ▸▸ పెంచేస్తున్న ఫీజులు

ఉమ్మడి గుంటూరు జిల్లాలో ప్రతీ ఏడాది ప్రైవేట్ పాఠశాలల్లో ఏదో కొత్తదనమంటూ ఫీజులను పెంచేస్తున్నారు. పాఠశాలల మధ్య ఎంత పోటీ ఏర్పడుతున్నా ఫీజుల విషయంలో మాత్రం అందరూ కఠినంగానే వ్యవహరిస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో వసతులు కల్పించకపోవడం, ఉపాధ్యా యుల కొరత తీర్చకపోవడం వంటి కారణాలతో పాటు కొందరు ఉపాధ్యాయులు మొక్కబడిగా విధులు నిర్వహిస్తున్నారు. మరికొంతమంది ఉపాధ్యాయులు రియల్ ఎస్టేట్ వంటి ఇతర వ్యాపారులు చేసుకుంటున్నారు.

దీంతో ప్రభుత్వ పాఠశాలంటే విద్యార్థుల తల్లిదండ్రుల్లో దురాభిప్రాయం ఏర్పడింది. పేదవారైనా సరే తమ పిల్లలను మంచి చదువులు చదివించాలనే ఉద్దేశంలో ప్రైవేట్ పాఠశాలల్లో చేర్పిస్తున్నారు.

ఇదే అదునుగా ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు అడ్డగోలుగా ఫీజులు పెంచుతూ విద్యార్థుల తల్లిదండ్రులపై తీవ్ర భారం మోపుతున్నారు. వారి జేబులను ఖాళీ చేస్తున్నాయి. టెక్నో, గ్రామర్, మోడల్, కాన్సెప్ట్ వంటి తోకపేర్లు తగిలించుకుని ప్రచారంలో దూసుకుపోతున్నాయి. ఏటా 20–30 శాతం ఫీజులు పెంచుతున్నా ప్రభుత్వం కానీ.. అధికారులు కానీ పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

### ▸▸ కరువైన నియంత్రణ

ఉమ్మడి గుంటూరు జిల్లాలో గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాలలు రెండు వేలకు పైగా ఉన్నాయి. వీటిలో విద్యావ్యాపారం అడ్డూఅదుపు లేకుండా పోతోంది. స్టేట్, సీబీఎసఈ, ఐసీఎసఈ తదితర బోర్డుల పేరిట ఫీజుల దోపిడీకి పాల్పడుతున్నారు. ఇంత జరుగుతున్నా అధికారుల నియంత్రణ మచ్చుకైనా కనిపించడం లేదు. నాణ్యమైన విద్యాబోధన, మౌలిక సదుపాయాలు కల్పిస్తామని నమ్మబలుకుతూ ఎక్కువగా ఫీజులను వసూలు చేస్తున్నాయి.

### ▸▸ బ్యాగులు, షూస్.. అన్నీ భారమే..

మార్కెట్‌లో పిల్లలకు సంబంధించిన పుస్తకాలు బ్యాగులు, వాటర్ బాటిళ్లు, షూస్, ఇలా అన్ని రకాల వస్తువుల ధరలు పెరడగం పేరెంట్స్‌కు భారంగా మారింది. తోటి పిల్లలు రకరకాల వస్తువులు తెచ్చుకుంటే తమ పిల్లలలకు ఏది తక్కువ కాకూడదన్న భావనతో ఉన్న తల్లిదండ్రులు పిల్లలకు కావాల్సిన అన్ని వస్తువులు ఖరీదు ఎంతైనాసరే కొనుగోలు చేసి ఇస్తున్నారు. మార్కెట్‌లో అన్ని వస్తువులధరలు పెరగడంతో తల్లిదండ్రులు భారంగా భావిస్తున్నారు. జూన్ అంటనే భయపడుతున్నారు. పాఠశాలల యాజమాన్యలు పుస్తకాలు, నోట్ పుస్తకాలతో పాటు బ్యాగులను కూడ తమ వద్దనే కొనాలనే నిబంధలు విధిస్తున్నాయి. దీంతో విద్యార్థుల తల్లిదండ్రులు తప్పని పరిస్థితుల్లో అక్కడే కొనాల్సి వస్తుంది.

### ▸▸ ఫీజులు పెంచేసిన కార్పొరేట్ స్కూళ్లు

ఉమ్మడి జిల్లాలోని శ్రీచైతన్య, నారాయణ వంటి స్కూళ్లు యాజమాన్యాలు తమ విద్యా సంస్థల్లో 30–40 శాతం మేర ఫీజులను పెంచి వసూళ్లకు పాల్పడుతున్నారు. త్వరలో విద్యా సంవత్సరం ప్రారంభం కానుండటంతో విద్యార్థులకు, తల్లిదండ్రులకు ముందస్తు ఫీజులు చెల్లించాలని, రాయితీలు ఇస్తామని ప్రకటించడంతో పాటు పుస్తకాలు, యూనిఫామ్స్, స్టేషనరీ కొనుగోలు చేయాలని తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నాయి.

### ▸▸ కరువైన నియంత్రణ

ఉమ్మడి గుంటూరు జిల్లాలో గుర్తింపు పొందిన ప్రైవ్రేటు పాఠశాలలు రెండు వేలకు పైగా ఉన్నాయి. వీటిలో విద్యా వ్యాపారం అడ్డూ అదుపు లేకుండా పోతోంది. స్టేట్, సీబీఎసఈ, ఐసీఎసఈ తదితర బోర్డుల పేరిట ఫీజుల దోపిడీ యథేచ్ఛగా జరుగుతున్నా పర్యవేక్షణ గానీ, నియంత్రణ గానీ మచ్చుకైనా కనిపించడం లేదు. నాణ్యమైన విద్యాబోధన, మౌలిక సదుపాయాలు కల్పిస్తామని నమ్మబలుకుతూ ఎక్కువగా ఫీజులను వసూలు చేస్తున్నాయి.

### ▸▸ నిబంధనలు పాటించాలి

విద్యా సంస్థలు ప్రభుత్వ నిబంధనలు పాటించాలి. ఇప్పటికే అన్ని విద్యాసంస్థల యాజమాన్యాలకు స్పష్టమైన ఆదేశాలిచ్చాం. ఎక్కడైనా ఫీజుల కోసం బలవంతం చేస్తే ఫిర్యాదు చేయాలి. ప్రభుత్వం నిర్ధేశించిన ధరల ప్రకారమే ఫీజు తీసుకోవాలనీ. విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు..

# వాహనాల రాకపోకలకు ప్రత్యామ్నాయ ఏర్పాటు చేయండి

(మొదటి పేజీ తరువాయి)




రహదారులను జిఎంసి అభివృద్ధి చేసిందన్నారు. సంజీవయ్య నగర్ గేటు నుండి నెహ్రూ నగర్ గేటు వరకు ప్రస్తుతం జరుగుతున్న పైప్ లైన్ మరమత్తు పనులు పూర్తీ చేసి రోడ్ ఏర్పాటు చేయాలని కమిషనర్ కి తెలిపారు. 3 వంతెనెల వద్ద రైల్వే అధికారులతో సమన్వయం చేసుకొని, వర్షాలకు మురుగు నిల్వకుండా శాశ్వత ప్రాతిపదికన డ్రైన్ నిర్మాణ చర్యలు తీసుకోవాల్సి ఉందన్నారు. మేయర్ మాట్లాడుతూ గుంటూరు నగరానికి శంకర్ విలాస్ వంతెన కీలకమని, వంతెన పనులు ప్రారంభానికి ముందే ప్రత్యామ్నాయ రాకపోకల మార్గాలను జిఎంసి నుండి సిద్ధం చేస్తున్నామని తెలిపారు. ఆయా మార్గాల్లో ట్రాఫిక్ కి అడ్డంకి లేకుండా ఆక్రమణలు ప్రజలు కూడా సహకరించాలని కోరారు. కమిషనర్ మాట్లాడుతూ నగరంలో ఇప్పటికే ప్రధాన రోడ్ల మరమత్తులు చేపడుతున్నామన్నారు.



శంకర్ విలాస్ ఆర్ఓబికి ప్రత్యామ్నాయ రోడ్లను కూడా ప్రత్యేక దృష్టితో అభివృద్ధి చేస్తామన్నారు. ఆయా రోడ్లలో కొన్ని ఆర్డీపి మేరకు విస్తరణ చేస్తున్నామన్నారు. రోడ్లు, డ్రైన్ల ఆక్రమణదారులు స్వచ్ఛందంగా తొలగించుకోవాలని, లేకుంటే జిఎంసి పట్టణ ప్రణాళిక సిబ్బంది ప్రజా సౌలభ్యం దృష్ట్యా తొలగిస్తారన్నారు. తూర్పు నియోజకవర్గ శాసన సభ్యులు నసీర్ మాట్లాడుతూ శంకర్ విలాస్ ఆర్ఓబికి 3 వంతెనల మార్గం అతి ముఖ్యమైన ప్రత్యామ్నాయ మార్గమని, ఈ మధ్యకాలంలో కురిసిన వర్షాలకు నీరు నిలిచి సదరు ప్రాంతం ఇబ్బందిగా మారిందన్నారు. అరండల్ పేట నుండి వచ్చే మురుగు 3 వంతెనల వద్దకు రాకుండా బుచ్చయ్యతోటవైపు వెళ్లేలా కల్వర్ట్, బొంగరాలబీడు 1వ లైన్ నుండి బుచ్చయ్యతోటలోకి కనెక్ట్ అయ్యేలా మేజర్ డ్రైన్ నిర్మాణం చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. పర్యటనలో డిప్యూటీ మేయర్ షేక్ సజిలా, ఎస్ఈ నాగ మల్లేశ్వరరావు, ఈఈలు సుందర్రామిరెడ్డి, కోటేశ్వరరావు, ఆయా డివిజన్ల కార్పొరేటర్లు పాల్గొన్నారు.

# గుంటూరు గాంధీ పార్క్‌లో 16న యోగా కార్యక్రమం

(మొదటి పేజీ తరువాయి)



గాంధీ పార్క్ లో ఈ నెల 16 వ తేదీ(సోమవారం) ఉదయం 6 గంటలకు మెగా యోగా కార్యక్రమం జరుగుతుందని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మే 21 నుండి జూన్ 21 వరకు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యోగాంధ్ర 2025లో గుంటూరు నగర ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనెలా వార్డ్ సచివాలయ కార్యదర్శుల ద్వారా అవగాహన కల్గించడానికి ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. యోగా పట్ల ప్రజల్లో మరింతగా అవగాహన కల్గించడం కోసం జూన్ 16న మహాత్మా గాంధీ నడియాడిన చారిత్రాత్మక గాంధీ పార్క్‌లో ఉదయం 6 గంటలకు జరిగే యోగా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, నగర మేయర్, ఎంఎల్సీలు, శాసన సభ్యులు, కార్పొరేటర్లు పాల్గొంటారన్నారు. కనుక నగరంలోని విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, యోగా శిక్షకులు, అభ్యాసకులు, సీనియర్ సిటిజన్లు, స్టేక్ హోల్డర్స్ యోగా మ్యాట్లతో హాజరు కావాలని కోరారు.

**CHANGE OF NAME**

I, **NADENDLA PADMA** (Old name) **W/o. NADENDLA SIVAPRASAD,** resident of D.No: 7-88-A china kondrupadu nadimpalem post, prathipadu mandal, Guntur district (A.P) PIN-522019. I have changed my name as **NADENDLA PADMAVATHI** (New name), **W/O. NADENDLA SIVAPRASAD.** Hereafter my name is known as **NADENDLA PADMAVATHI** (New name), **W/O. NADENDLA SIVAPRASAD.**

## అంగన్వాడీలకు తల్లికి వందనం ఆపటం చాలా దుర్మార్గం

**- సిపిఎం మండల కార్యదర్శి**



సత్తెనపల్లి మేజర్ న్యూస్ : అంగన్వాడీలకు తల్లికి వందనం నగదు ఆపటం దుర్మార్గమని సత్తెనపల్లి మండల కమిటీ కార్యదర్శి పెండ్యాల మహేష్ అన్నారు. తెలుగుదేశం కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో వాగ్దానం చేసినట్లుగా 'తల్లికి వందనం' నగదును అర్హులైన విద్యార్థులందరికీ తల్లుల ఖాతాల్లో జమ చేయాలని, ముఖ్యంగా చిరు ఉద్యోగులైన అంగన్వాడీలను ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేసేటప్పుడు, ప్రభుత్వ పథకాలు అమలు జరిపేటప్పుడు వారి చేత వెట్టి చాకిరి చేయించుకునేటప్పుడు మాత్రమే అంగనవాడిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తున్నారని, నేడు ప్రభుత్వ ఉద్యోగులు అను పేరుతో అంగన్వాడీలకి తల్లికి వందనం పథకం వర్తించదు అని చెప్పడం చాలా అన్యాయమని వారి ప్రభుత్వ ఉద్యోగులు అయితే కనీస వేతనం ఎందుకు ఇవ్వడం లేదని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఎందుకు కల్పించడం లేదని, టిఏ,డిఎ, పీఎఫ్ సౌకర్యం ఎందుకు లేదని,అడ్డగోలు నిబంధనలతో లక్షల కుటుంబాలకు అన్యాయం జరిగే అవకాశం ఉంది. కాబట్టి ఆదాయ పరిమితిని సడలించి గ్రామాల్లో 2.5 లక్షలు, పట్టణాల్లో 3 లక్షల లోపు ఆదాయం ఉన్న కుటుంబాలన్నింటినీ తల్లికి వందనం వర్తింపజేయాలని, ఈ విద్యా సంవత్సరం ఒకటో తరగతి, ఇంటర్‌లో అడ్మిషన్లు అయిన వెంటనే వారికి కూడా నగదు చెల్లించాలని, స్కీం వర్కర్స్, వివిధ శాఖల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు కూడా ఈ పథకాన్ని వర్తింపచేయాలని గత ప్రభుత్వం విధించిన షరతులను నాడు విమర్శించిన కూటమి నేతలు నేడు అంతకుమించిన షరతులు పెట్టి లబ్దిదారులతోపాటు నగదును కూడా తగ్గించడం సరికాదు. రూ.15,000 వేలు నేరుగా తల్లులకు చెల్లిస్తామని, ఇప్పుడు రూ.2,000 మినహాయించారు. కుటుంబంలో ఎంతమంది పిల్లలున్నా ఇస్తామని చెప్పి, ఫీజు రీఎంబర్స్‌మెంట్ పొందుతున్న కుటుంబంలోని విద్యార్థులకు ఈ పథకం అమలు కాకుండా మినహాయించడం హామీ ఉల్లంఘనే. ఇంత వరకు ఫీజురియంబర్స్‌మెంట్ ఎవరికీ ఇవ్వకుండానే ఆ పేరుతో తల్లికి వందనంపై కోత విధించడం అన్యాయం. గ్రామ,వార్డు సచివాలయాలలో వచ్చే ఫిర్యాదులను సత్వరం పరిష్కరించి అర్హులందరికీ ఈ పథకం అమలు చేయాలని సిపిఎం పార్టీ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుందన్నారు.

## రెండవ రోజు 35 మందికి రోటరీ కృత్రిమ కాళ్ళ పంపిణీ



**మంగళగిరి, మేజర్ న్యూస్:**

కృత్రిమ కాళ్ళ పంపిణీ శిబిరంలో 2వ రోజు కూడా 35 మంది దివ్యాంగులకు 'ప్రభా ఫుట్' కృత్రిమ కాళ్ళను అమర్చారు. శనివారం మంగళగిరి వి టి జె ఎం అండ్ ఐ వి టి ఆర్ డిగ్రీ కాలేజీ ఆడిటోరియం లో జరుగుతున్న క్యాంపులో, రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలనుండి విచ్చేసిన దివ్యంగులకు, కోల్పోయిన కాలి కొలతల అనుగుణంగా కృత్రిమ కాళ్ళను రూపొందించి అమర్చడమే కాకుండా వారికి ఈ కాళ్ళను ఉపయోగించి నవడం, మెట్లు ఎక్కడం, కాలు ముడుచుకొని కూర్చోవడం వంటివి నేర్పించి తర్ఫీదు ఇస్తున్నారు. పూర్వ రోటరీ గవర్నరు తాళ్ల రాజశేఖర్ రెడ్డి పలువురు రొటారియన్లు పంపిణీ శిబిరాన్ని సందర్శించారు. సాధారణ కృత్రిమ కాళ్ళకంటే ఈ ప్రభా ఫుట్ కాళ్ళు ఎంతో సౌకర్యవంతంగా ఉన్నాయని లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. అధ్యక్షులు గాజుల శ్రీనివాసరావు, కార్యదర్శి అందె మురలి మోహన రావు, ప్రాజెక్టు ఛైర్మన్ అనిల్ చక్రవర్తి, క్లబ్ డైరెక్టర్లు పారేపల్లి నిరంజన్ గుప్త, వడ్లమూడి శ్రీనివాసరావు, చనుమోలు గోపాల్ ప్రెగడ రాజశేఖర్, అందే రేవంత్ కుమార్, మాయకుంట క్రాంతి కుమార్, మునగపాటి నాగరాజన్, తదితరులు ప్రాజెక్టు నిర్వహణలో పాల్గొన్నారు.

# అభాగ్యులకు ఆసరాగా సీఎం సహాయనిధి

## - తాడేపల్లి పట్టణ టీడీపీ అధ్యక్షులు వల్లభనేని వెంకట్రావు

**తాడేపల్లి, మేజర్ న్యూస్:**



ముఖ్యమంత్రి సహాయ నిధి అభాగ్యులకు ఆసరాగా నిలుస్తుందని తాడేపల్లి పట్టణ టీడీపీ అధ్యక్షులు వల్లభనేని వెంకట్రావు అన్నారు. తాడేపల్లిలో అనారోగ్యంతో బాధపడుతున్న పట్టణంలోని 4వ వార్డుకు చెందిన గుంజి నాగేశ్వరరావు కు రూ. 5లక్షలు, పట్టణంలోని ఆరవ వార్డుకు చెందిన గిద్దలూరి అజయ్ కుమార్ రూ.లక్ష ఎల్‌వోసీ చెక్కును శనివారం ఆయన అందజేశారు. ఈ సందర్భంగా తాడేపల్లి పట్టణ అధ్యక్షులు వల్లభనేని వెంకట్రావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి నిరంతరం సేవలను అందిస్తూ ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తంలా ఆదుకుంటున్నదని, అనారోగ్యానికి గురై ఆర్థిక స్థోమత లేక ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు, అభాగ్యులకు అండగా సీఎం సహాయ నిధి ఆర్థిక భరోసానిస్తుందని పేర్కొన్నారు. మంత్రి నారా లోకేష్ ప్రత్యేక చొరవతోనే లక్షల విలువైన నిధులను సీఎం సహాయనిధి నుంచి మంజూరు చేయిస్తున్నారని చెప్పారు. సీఎం సహాయనిధి చెక్కులు మంజూరు చేయించిన మంత్రి నారాలోకేష్‌కు బాధితులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొయ్యగూర మహాలక్ష్మి, అన్నెం కుసుమ, పత్తిరిపల్లి కృష్ణవేణి, కళ్యాణి, కొర్రపాటి విజయ్, తాడిబోయిన గోపి, తురక దుర్గారావు, కోయగూర మల్లేశ్వరరావు, తాడిబోయిన గోపి, షేక్ అమీర్, దాసరి హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

**ప్రధానమంత్రి మోడీ 11 సంవత్సరాల సుపరిపాలన**

# స్వర్ణ యుగం

## : బిజెపి నేత పోకూరి కాశీపతి



**రెంటచింతల, మేజర్ న్యూస్:**

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రమాణ స్వీకారం చేసి 11 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా విలేకరులు సమావేశం ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో రెంటచింతల మండల బిజెపి అధ్యక్షుడు బోయ నాగిరెడ్డి మాట్లాడుతూ పల్నాడు అభివృద్ధికి మోడీ నగర జీవనోపాధి మిషన్ ద్వారా 4275 స్వయం సహాయక సంఘాలు ఏర్పాటు చేశారని మరియు స్వచ్ఛభారత్ మిషన్ ద్వారా 2,249, మరుగుదొడ్లు నిర్మించబడ్డాయని ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద 10,443 ఇల్లు మంజూరు చేయడం జరిగిందని తెలియజేశారు. మాచర్ల నియోజకవర్గ నాయకులు పోకూరి కాశీపతి మాట్లాడుతూ నారీశక్తికి కొత్త ఉత్సాహం నింపారని ప్రధాన మంత్రి ఉజ్వల యోజన పథకం కింద 10 కోట్లకు పైగా ఎల్పిజి గ్యాస్ కనెక్షన్ ఇచ్చారని ముద్ర ఖాతాదారులు 68 శాతం కంటే ఎక్కువ మందికి రుణాలు కలిపించారని స్టాండప్ ఇండియా వ్యవస్థాపకులలో 74 శాతం మంది మహిళలు ఉన్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ట్రెజరర్ కొత్త రాజేశ్వరరావు ఉపాధ్యక్షుడు అనంతవరపు గోవర్ధన చారి పెనుగొండ కుమార్ హుస్సేన్ లక్ష్మణ్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

**చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌ల చిత్రపటాలకు**

## పాలాభిషేకం చేసిన డాక్టర్ చదలవాడ



**నరసరావుపేట మేజర్ న్యూస్ :-**

చదువుకునే పిల్లలు ఉన్న ప్రతి ఇంటిలోనూ సంతోషం వెల్లి విరిసిందని తల్లికి వందనం పథకం చరిత్రలో నిలిచి పోతుందని శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవిందబాబు అన్నారు. శనివారం మండల పరిధిలోని యలమంద, చింతలపాలెం, చిన్న తురకపాలెం గ్రామాలలో తల్లుల ఖాతాలో నగదు జమైన సందర్భంగా స్థానికులు అరవింద బాబుకు ఎదురేగి భారీ స్వాగతం పలికారు. కేరింతలతో వారి సంతోషాన్ని వెలిబుచ్చారు. అనంతరం ముఖ్యమంత్రి చంద్ర బాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల చిత్రపటాలకు పాలాభిషేకం చేసి హర్షం తెలిపారు. ఈ సందర్భంగా అరవింద బాబు మాట్లాడుతూ.. ఒక కుటుంబంలో అర్హులు ఎంతమంది ఉన్నా కూటమి ప్రభుత్వం తల్లికి వందనం నిధులు జమ చేసిందన్నారు. గత ప్రభుత్వం ఇంటికి ఒక్కరికే పథకం వర్తింపజేసిన అనేక కొర్రీలు పెట్టి లబ్ధిదారుల సంఖ్య తగ్గించిందని విమర్శించారు. ఈ ప్రభుత్వం సంక్షేమాన్ని, పేద విద్యార్థుల అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని మానవత దృక్పథంతో చారిత్రాత్మక కార్యక్రమం చేసిందన్నారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, కూటమి కార్యకర్తలు తదితరులున్నారు..

**ఐఐఆర్ఎఫ్ ర్యాంకింగ్స్ లో**

## ఏపీ ఎస్ఆర్ఎం ఫస్ట్

**మంగళగిరి, మేజర్ న్యూస్:**

దేశంలోని ఉన్నత విద్యాసంస్థలు ప్రతిష్టాత్మకంగా భావించే ఇండియన్ ఇనిస్టిట్యూషనల్‌ర్యాంకింగ్ ఫ్రేమ్ వర్క్ (ఐఐఆర్ఎఫ్) 2025లో ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్శిటీ అగ్రస్థానంలో నిలిచింది. న్యూ ఏజ్ ఎమర్జింగ్ యూనివర్సిటీ కేటగిరీలో ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీకి ప్రథమ స్థానం లభించింది. బోధన, పరిశోధన, పరిశ్రమల ఏకీకరణ, ప్లేస్మెంట్స్‌లో ప్రగతి, భవిష్యత్తు దిశా నిర్దేశంవంటి అంశాలను పరిగణన లోకి తీసుకుని ఐఐఆర్ఎఫ్ సంస్థ దేశంలోని యూనివర్సిటీలు, పరిశోధన సంస్థలు, ఇతర ఉన్నత విద్యా సంస్థలకు ఏటా వివిధ కేటగిరీల్లో ర్యాంకులను ప్రకటిస్తుంది. ఇందులో భాగంగా 2025 సంవత్సరానికి గాను ఎస్ఆర్ఎం యూని వర్సిటీకి జాతీయ సౌత్ జోన్ రాష్ట్రస్థాయిలో మొదటి ర్యాంకును కేటాయించింది బెస్ట్ న్యూ ఏజ్ ఎమర్జింగ్ యూనివర్సిటీగా ఏపీ ఎస్ఆర్ఎమ్ యూనివర్సిటీ ని జాబితాలో పొందుపరిచింది.



# అభివృద్ధి సంక్షేమం కూటమి ప్రభుత్వానికి రెండు కళ్ళు

## - ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్

**పెదకాకాని, మేజర్ న్యూస్ :**

రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమం కూటమి ప్రభుత్వానికి రెండు కళ్ళని రెండిటిని సమానంగా ముందుకు తీసుకొని వెళ్లడం కూటమి ప్రభుత్వం యొక్క లక్ష్యమని పొన్నూరు శాసనసభ్యులు ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ పేర్కొన్నారు పొన్నూరు నియోజకవర్గంలోని పెదకాకాని మండల పరిధిలో పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు ఎమ్మెల్యే నరేంద్ర కుమార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సంవత్సర కాలంలో పెదకాకాని గ్రామంలో 1కోటి 25లక్షల రూపాయలుతో జల జీవన్ మిషన్ నిధులతో పెదకాకాని గ్రామంలోని వెంగళరావు నగర్, కాలనీ, స్వర్ణపురి కాలనీలకు కలిపి వెంగళరావు నగర్ నందు మంచినీటి ట్యాంక్, పైపుల నిర్మాణమునకు శంకుస్థాపన నంబూరు గ్రామంలో 15 లక్షలు రూపాయలు మండల ప్రజా పరిషత్ నిధులుతో నంబూరు సెంటర్ నుంచి గంగమ్మ గుడి వరకు, రోడ్డు, కాల్వనకు శంకుస్థాపన వెనిగండ్ల గ్రామంలో 52 లక్షల రూపాయలుతో జల జీవన్ మిషన్ నిధులతో వెనిగండ్ల గ్రామం మైత్రి కళ్యాణ మండపం దగ్గర మంచినీటి ట్యాంక్ మరియు పైపుల నిర్మాణంనకు మరియు 11.50 లక్షలు రూపాయలు గ్రామం పంచాయతీ నిధులుతో అదనపు బోరు మరియు మోటారు, పైపు లైన్ నిర్మాణను మంచినీటి చెరువు దగ్గర ప్రారంభోత్సవం మరియు 22 లక్షలు



రూపాయలు గ్రామపంచాయతీ నిధులతో వెనిగండ్ల గ్రామం హాస్పిటల్ దగ్గర మంచినీటి సంపు నిర్మాణమునకు శంకు స్థాపన 9లక్షలు గ్రామ పంచాయతీ నిధులతో కాల్వను ప్రారంభోత్సవ కార్యక్రమాలు ఆంధ్రప్రదేశ్ అర్బన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ మరియు పొన్నూరు నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త వడ్రాణం మార్కండేయ బాబుతో కలిసి నిర్వహించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ ఎన్నికలలో ఇచ్చిన మాటను నిలబెట్టుకొని ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సంవత్సర కాలంలోనే పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారం భించిన పొన్నూరు నియోజకవర్గ శాసనసభ్యులు ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని తెలుగుదేశం-జనసేన-బీజేపీ పార్టీల రాష్ట్ర, జిల్లా, నియోజక వర్గ, మండల, గ్రామ, నాయకులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొనడం జరిగింది.

# రాష్ట్రస్థాయి ఓపెన్ ఎయిర్ రైఫిల్ క్రీడ నందు పెదకాకాని చిన్నారికి బంగారు పతకం

**పెదకాకాని మేజర్ న్యూస్:**



రాష్ట్రస్థాయి ఓపెన్ ఎయిర్ రైఫిల్ క్రీడా నందు పెదకాకాని మండ లం వెనిగండ్ల గ్రామానికి చెందిన గడ్డం తను వెంకట మణికంఠకు బంగారు పతకం వరించింది లయోలో పబ్లిక్ స్కూల్ నందు ఆరవ తరగతి చదువు తున్న గడ్డం తను వెంకట మణికంఠ లిటిల్ పబ్లిక్ స్కూల్ నందు జరిగిన రాష్ట్రస్థాయి 177 ఓపెన్ ఎయిర్ రైఫిల్ పోటీలు అండర్ 14 బాలుర విభాగంలో అత్యంత నైపుణ్యాన్ని ప్రదర్శించి మొదటి స్థానంలో నిలిచి బంగారు పతకాన్ని కైవసం చేసుకున్నాడు ఈ సందర్భంగా చిన్నారిని పొన్నూరు శాసనసభ్యులు ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ పెదకాకాని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వలివేటి మురళీకృష్ణ పెదకాకాని గ్రామ పార్టీ అధ్యక్షులు కుక్కల మల్లికార్జునరావు కార్యదర్శి బోయపాటి రామ్మోహన్ లయోలో పబ్లిక్ స్కూల్ ప్రతినిధులు ఉపాధ్యాయులు అభినందించారు.

# గోనెపూడికి మంచినీటిని అందిస్తా

## - ఎమ్మెల్యే అరవింద్ బాబు



**నరసరావుపేట, మేజర్ న్యూస్ :-**

గోనెపూడి బడుగు వర్గాలు అధికంగా ఉన్న గ్రామమని, ఇక్కడ మంచినీటిని సమస్యను తీరుస్తానని శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు మాట ఇచ్చారు. శనివారం రాత్రి జరిగిన పల్లెనిద్ర కార్యక్రమంలో ఆయన స్థానికులతో కలిసి గ్రామ సమస్యలు, కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తల్లులందరి కళ్ళల్లో ఆనందం, ముఖంలో చిరునవ్వు కనిపిస్తోందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు తల్లికి వందనంతో మీ ఖాతాలో డబ్బులు వేయడమే ఈ సంతోషాలకు కారణమన్నారు. ఇబ్బందులు ఉన్నా కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నా వైసిపి వాళ్ళు విమర్శిస్తూనే ఉన్నారనారు. వారిని గురించి పట్టించుకోవాల్సిన అవసరం లేదన్నారు. ఆ పార్టీ భూస్థాపితమైందని, కోలుకునే పరిస్థితి లేదని విమర్శించారు. తల్లికి వందనం ద్వారా ఒక్క గోనెపూడి గ్రామంలోనే రూ. 69 లక్షల నగదు లబ్ధిదారుల ఖాతాలో జమైందన్నారు. ఈ నెల 20న అన్నదాత, ఆగస్టు 15 నుండి మహిళలకు ఉచిత బస్ ప్రయాణ హామీని అమలు చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. సూపర్ సిక్స్ అమల్లో ఇచ్చిన మాట తప్పేది లేదని, హామీలన్నీ అమలు చేస్తామన్నారు. పల్లెల్లో ప్రశాంతమైన వాతావరణం ఉండేందుకు కృషి చేస్తున్నానని ఆయన వివరించారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు కొల్లి బ్రహ్మయ్య,, కూటమి పార్టీల ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు,తదితరులు ఉన్నారు...

# దాక్షిణ్యలో యోగాంధ్ర



**గుంటూరు, మేజర్ న్యూస్:**

గుంటూరు శివారు స్వర్ణ భారతినగర్ దాక్షిణ్య సంస్థలో శనివారం యోగాంధ్ర కార్యక్రమాన్ని ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా యోగ ప్రాముఖ్యత గురించి నాగార్జున విశ్వవిద్యాలయం అసిస్టెంట్ ప్రొఫెసర్ కె.వి శ్రీనివాసం విద్యార్థులకు వివరించారు. విద్యార్థుల చేత యోగాస నాలను వేయించారు. కార్యక్రమంలో యోగ అధ్యాపకులు శ్యామల ప్రసాద్, దాక్షిణ్య సంస్థ డైరెక్టర్ టి.పల్లవి, ప్రిన్సిపల్ అరుణ శ్రీ, ఉపా ధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు. యోగాంధ్ర కార్యక్రమాన్ని విజయ వంతంగా నిర్వహించినందుకు దాక్షిణ్య సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ టివి రావు కార్యక్రమ నిర్వాహకులను, ఉపాధ్యాయులను అభినందించారు.

# దుగ్గిరాలలో దేశం పార్టీ ఆధ్వర్యంలో నాయకులు కేక్ కటింగ్



**దుగ్గిరాల ,మేజర్ న్యూస్ :**

కూటమి ప్రభుత్వంలో సూపర్ సిక్స్ పథకాలలో భాగంగా తల్లికి వందనం పథకం అమలు చేయడం పట్ల శనివారం దుగ్గిరాల్లో తెలుగుదేశం పార్టీ నాయకులు కేకును కట్ చేశారు. రైలు పేట లోని బోసు బొమ్మ వద్ద గల అన్న క్యాంటీన్ దగ్గర విద్యార్థులు తల్లిదండ్రులతో కలిసి తల్లికి వందనం అనే పేరుతో గల కేకును కట్ చేసి హర్షంవ్యక్తం చేశారు. తదనంతరం అన్న క్యాంటీన్ వద్ద ప్రత్యేక పదార్థాలతో నిరుపేదలకు భోజనాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి గూడూరు వెంకటరావు, వళ్లూరు నరసింహారావు, గద్దే వాసు, కొంగర జోగేంద్ర ప్రసాద్, పి.రవి, ఏ.ప్రసాద్, పి.సాయి, విద్యార్థులు తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 18న జాతీయ మహిళా కమిషన్ మెంబర్ గుంటూరు జిల్లా పర్యటన

**గుంటూరు, మేజర్ న్యూస్**

జాతీయ మహిళా కమిషన్ మెంబర్ డా అర్చన మజుందార్ జూన్ 18 వ తేది గుంటూరు జిల్లాలో పర్యటించనున్నారు. జూన్ 17 రాత్రి ఢిల్లీ నుండి బయలుదేరి గుంటూరు చేరుకుని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో బస చేస్తారు. 18 వ తేది గుంటూరు డివిజన్ పరిధిలోని ప్రజల నుండి ఫిర్యాదులు / సమస్యలు స్వీకరిస్తారు. అనంతరం గుంటూరు లోని మహిళా వసతి గృహాలను సందర్శిస్తారు. తదుపరి మహిళా లబ్దిదారులు, జిల్లా యంత్రాంగంతో సమావేశం నిర్వహిస్తారు. సమావేశం అనంతరం గుంటూరు నుండి బయలుదేరి విజయవాడ లోని స్టేట్ గెస్ట్ హౌస్ కు చేరుకుని రాత్రి బస చేస్తారు. తదుపరి 19 వ తేది విజయవాడ నుండి తిరుపతికి బయలుదేరి వెళతారు.

# వైసీపీ ఆరోపణలు నిరూపిస్తే ఎమ్మెల్యే, మంత్రి పదవికి రాజీనామా చేస్తా

## -బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్ సవిత

**మంగళగిరి, మేజర్ న్యూస్:**

వైసీపీ ఆరోపణలు నిరూపిస్తే తాను ఎమ్మెల్యే, మంత్రి పదవికి రాజీనామా చేస్తానని, నిరూపించలేకపోతే పులివెందుల ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తారా అంటూ బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్ సవిత జగన్ కు సవాల్ విసిరారు. మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి సవితమ్మ మాట్లాడుతూవైసీపీ ఆరోపిస్తున్నట్లు 'తల్లికి వందనం' నిధులు లోకేష్ జేబులోకి వెళ్లినట్లు నిరూపిస్తే రాజీనామా చేస్తా, నిరూపించలేకపోతే పులివెందుల ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయగలరా అని జగన్ కు సవాల్ విసిరారు. విద్య విలువ తెలిసిన నాయకుడు నారా లోకేష్ అయితే.. విద్యకు ప్రాధాన్యతనిచ్చిన ప్రభుత్వం ఎన్డీయే ప్రభుత్వం అన్నారు. ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన హామీ మేరకు ఇంటిలో ఎంతమంది పిల్లలుంటే అంతమందికి అమ్మఒడి ఇచ్చి మాట నిలబెట్టుకున్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఆనందంగా ఉన్నారు. 67లక్షల 27వేల 164 మందికి తల్లికి వందనం అందజేశాం. దాదాపు 8,745 కోట్లు తల్లికి వందనం కింద డైరెక్టుగా తల్లుల అకౌంట్లలోకి నిధులు జమ అయ్యాయి. తల్లిదండ్రులు, పిల్లలు చాలా ఆనందంగా ఉన్నారు. గత ప్రభుత్వం చేసిన అప్పులు కట్టుకుంటూ తల్లికి వందనం ఇవ్వడం గొప్ప విషయం. ఇందులో చంద్రబాబు, పవన్ కల్యాణ్, లోకేష్ బాబు ల కృషి ఎనలేనిది. తల్లికి వందనం పథకానికి 10వేల 091 కోట్లు వ్యయం చేయనున్నాం. పాఠశాలల అభివృద్ధి కోసం 13వేల 046 కోట్లు వెచ్చించాం. ఇంట్లో ఎంతమంది పిల్లలుంటే అంతమందికి తల్లికి వందనం అందజేస్తున్నాం. ఒక్కరుంటే 13వేలు, ఇద్దరుంటే 26వేలు, ముగ్గురుంటే 36వేలు, నలుగురుంటే 52వేలు, ఐదుగురుంటే 65వేలు అందజేశాం. ఒక కుటుంబంలో ముగ్గురు ఆడబిడ్డలున్నారు, వారికి తల్లికి వందనం అందడంతో పత్రికా ముఖంగా వారు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. 5మంది కి 65వేలు తల్లికి వందనం అందడంతో వారు చంద్రబాబు, లోకేష్, పవన్ కల్యాణ్ లకు ఫోన్లు





చేసి మా బిడ్డలకు సహకరించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నారు. గత ప్రభుత్వం ఎన్నికల సమయంలో జగన్ "నాచెల్లెమ్మలు, నా ఆడపడుచులు, వారి బిడ్డలకు నేను మేన మామ"అని చెప్పుకున్నారు. అధికారంలోకి వచ్చాక కంసమామగా మారారు. ఎన్నికలకు ముందు జగన్ ఇంట్లో ఎంతమంది పిల్లలుంటే అంతమందికి అమ్మఒడి ఇస్తామని చెప్పి అధికారంలోకి రాగానే మోసం చేశారు. ఒకరికే ఇచ్చి పరిమితులు పెట్టారు. ఎన్డీయే ప్రభుత్వం పరిమితులు పెట్టలేదు. ఎంతమంది ఉంటే అంతమంది పిల్లలకు అమ్మఒడి అందజేసింది. 2022-23లో జగన్ రూ.42లక్షల 61వేల మందికే అమ్మఒడి ఇచ్చారు. మొత్తం రూ.5వేల 500 కోట్లే ఇచ్చారు. వారు 42లక్షల 61 వేల మందికి మాత్రమే ఇచ్చారు. మేం 67లక్షల 27 వేల మందికి ఇచ్చాం. అదనంగా దాదాపు 25 లక్షల మందికి అదనంగా తల్లికి వందనం అందజేశాం. సర్వేపల్లి రాధాకృష్ణన్ పేరున విద్యార్థులకు కిట్లు కూడా అందజేశాం.ఆ కిట్లల్లో పిల్లలకు కావాల్సిన పుస్తకాలు, బ్యాగులు, టై, డిక్షనరీ అన్నీ కలిపి 2,220 రూపాయలు విలువ చేసే కిట్ అందజేశాం. విద్యార్థులు పడుతున్న కష్టాలు తెలుసుకున్న యువగళం నాయకుడు నారా లోకేష్. మధ్యాహ్న భోజనం, సంక్షేమ హాస్టల్స్ లలో మౌలిక సదుపాయాలు కల్పించాం. అన్ని సంక్షేమ హాస్టల్స్ లకు సన్నబియ్యం సరఫరా చేస్తున్నాం. 2014-2019లో ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పెట్టేవారం 2019-24లో అధికారం వెలగబెట్టిన రంగుల రెడ్డి మధ్యాహ్న భోజన పథకాన్ని తీసేశారు. డొక్కా సీతమ్మ పేరున మళ్లీ మధ్యాహ్న భోజనం అందజేస్తున్నాం. మెగా డిఎస్సీపై తొలి సంతకం చేసి చూపించాం. 16,347 పోస్టులకు నోటిఫికేషన్ ఇచ్చాం. ఇది గిట్టని వైసీపీ నాయకులు 24 కేసులు పెట్టించారు. ఈ విషయంలో సుప్రీంకోర్టుకు వెళ్లగా సుప్రీం కోర్టు కూడా వైసీపీకి మొట్టికాయలు వేసింది. ఎన్నికల్లో కూటమికి ప్రజలు సంపూర్ణ మెజార్టీ ఇచ్చారు. ప్రజలు ఏ నమ్మకంతో మాకు ఓట్లేశారో ఆ నమ్మకాన్ని నిలబెట్టుకుంటాం. రాష్ట్రంలోని అన్ని రంగాల్లో అభివృద్ధి జరుగుతోంది. వైసీపీ పాలనలో అనేకమంది సలహాదారులు ఉన్నప్పటికి రాష్ట్రాభివృద్ధికి ఏమీ చేయలేదు. జగన్ శవ రాజకీయాలు చేస్తూ శవాలవద్దకూడా నవ్వే శాడిస్టు జగన్. శవ రాజకీయాలు చేయడం, మహిళలను అవమానించడం జగన్ పేటెంట్. తల్లి, చెల్లిని రోడ్డుపాలు చేశారు. జగన్ కు ప్రజలు బుద్ధి చెప్పినా ఇంకా మారలేదు. మళ్లీ బుద్ధి చెప్పడానికి రాష్ట్ర ప్రజలు సిద్ధంగా ఉన్నారు. ఒక్కో విద్యార్థికి ఇచ్చే తల్లికి వందనం రూ.15 వేలల్లో పాఠశాల అభివృద్ధికి 2 వేలు, విద్యార్థుల తల్లులు ఖాతాల్లో 13 వేలు వేయడం జరిగింది. లోకేష్ జేబుల్లోకి తల్లికి వందనం డబ్బులు 2వేలు వెళ్లాయని చెబుతున్నారు. 2 వేలు లోకేష్ జేబులోకి వెళ్లినట్లు నిరూపిస్తే మంత్రి, ఎమ్మెల్యే పదవికి తాను రాజీనామా చేయడానికి సిద్ధమని సవాల్ విసురుతున్నా. నిరూపించలేకపోతే జగన్ పులివెందుల ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయడానికి సిద్ధమా? ప్రజల్ని డైవర్ట్ చేయాలనుకుంటున్నారు. ప్రజలే మిమ్మల్ని డైవర్ట్ చేశారు. జగన్ కు ప్రతిపక్ష హోదా కూడ ఇవ్వలేదంటే ప్రజలకు జగన్ పై ఎంతటి వ్యతిరేకత ఉందో అర్థమౌతోంది. అందరికి ఇబ్బంది పెట్టారు. అనవసరం గా నిందలు వేస్తే సహించేది లేదు. ముక్కు నేలకేసి క్షమాపణ కోరాలి, డైవర్షన్ పాలిటిక్స్ మానాలి. ప్రజలు గట్టిగా గుణపాఠం చెప్పినా బుద్ధి రాలేదు. చెప్పిన విధంగా మాట నిలబెట్టుకున్నాం. కష్టకాలంలోనూ తల్లికి వందనం ఇవ్వడం గొప్ప విషయం. ప్రస్తుతం ఇస్తున్న తల్లికి వందనం భావితరాల విద్యార్థుల మంచి భవిష్యత్తుకు తోడ్పడుతుందని మంత్రి సవితమ్మ ఆశాభావం వ్యక్తం చేశారు.

## జీడీసీఎంఎస్ చైర్మన్

# హరి బాబుకు ఘన సత్కారం

**• కూటమి నేతలతో కిక్కిరిసిన వేదిక • ఉత్సాహంతో జనసైనికులు**



**గుంటూరు, మేజర్ న్యూస్:**

గుంటూరు జిల్లాల కో-ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ చైర్మన్ గా వడ్రాణం హరిబాబు పదవి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా గుంటూరు ఏ. కన్వెన్షన్ హాల్లో ఆత్మీయ అభినందన సభ కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. పలువురు కూటమి నాయకులు, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పోటాపోటీగా హరిబాబును ఘనంగా సత్కరించారు. భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. జనసేన పార్టీ ఏర్పడిన నాటి నుంచి హరిబాబు పార్టీకి చేస్తున్న కృషిని పలువురు కొనియాడారు. ఆయన మాటల మనిషి కాదు... పార్టీ కోసం పనిచేసే మహాశక్తి... అని పేర్కొన్నారు. సభా వేదిక ఆత్మీయ అభిమానులతో కిక్కిరిసిపోయింది. ముఖ్యంగా చెప్పాలంటే ఆత్మీయ సమావేశం చివరి వరకు ఉత్సాహంగా, ఓ వేడుకలా... పండుగ వాతావరణం లో సాగింది. లాలుపురం గ్రామానికి చెందిన జనసేన నాయకులు కాటూరి శ్రీను మాస్టర్, ఏటుకూరు గ్రామానికి చెందిన వెంకటరత్తయ్య ఆధ్వర్యంలో హరిబాబును పలువురు సత్కరించారు. గుంటూరు నగరం తో పాటు రాష్ట్రం నలుమూలల నుంచి అభిమానులు కార్యక్రమానికి తరలిరావడం విశేషం.

# జగన్ పర్యటన జయప్రదం చేయండి : గజ్జల

**సత్తెనపల్లి మేజర్ న్యూస్ :**



నకరికల్లు మండల కేంద్రంలో వైయస్సార్సీపి నకరికల్లు రాజుపాలెం ముఖ్య నాయకుల సమావేశంలో వైయస్సార్సీపి సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవరెడ్డి పాల్గొన్నారు. సుధీర్ భార్గవ రెడ్డి మాట్లాడుతూ ఈనెల 18వ తారీఖున మాజీ ముఖ్యమంత్రి వర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి సత్తెనపల్లి మండల పరిది లోని రెంటపాళ్ల గ్రామంలో ఉప సర్పంచ్ కోర్ల కుంట శివ నాగమల్లేశ్వరరావు కౌంస్య విగ్రహా విష్కరణ కార్యక్రమంలో పాల్గొని విగ్రహావిష్కరణ చేయనున్నారు. ఈ కార్యక్రమాన్ని వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రజలు విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ ప్రజాప్రతినిధులు పార్టీ అనుబంధ విభాగాల బాధ్యులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# సెంట్రల్ జి.ఎస్.టి కమీషనర్ సాధు నరసింహరెడ్డికి 'కార్ల్ లాండ్‌స్టీనర్ ' అవార్డు ప్రదానం




**గుంటూరు, రూరల్ మేజర్ న్యూస్ :**
తలాసీమియా రోగుల కోసం 2023, 2024 సంవత్సరాల్లో ఆంధ్రప్రదేశ్‌లోని 50 కి పైగా కేంద్రాల్లో భారీ రక్తదాన శిబిరాలు నిర్వహించిన సెంట్రల్ జి.ఎస్.టి కమిషనర్ సాధు నరసింహారెడ్డి కి భారత రెడ్ క్రాస్ సొసైటీ ప్రతిష్టాత్మకమైన ' కార్ల్ లాండ్‌స్టీనర్ ' అవార్డు అందచేసింది. ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా శనివారం గుంటూరు నగరం పాలెం లోని భారతీయ విద్యా భవన్ లో జరిగిన కార్యక్రమంలో కస్టమ్స్, జి.ఎస్.టి కమిషనర్ సాధు నరసింహారెడ్డికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ చేతుల మీదుగా 'కార్ల్ లాండ్ స్టీనర్' అవార్డు ప్రదానం చేసారు. ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ.. నరసింహారెడ్డి నాయకత్వ నైపుణ్యం మరియు సమాజం పట్ల ఆయనకున్న నిబద్ధతకు ఈ అవార్డు నిదర్శనంగా నిలిచిందన్నారు. రక్త దాన కార్యక్రమాల్లో ఇతరులకు స్ఫూర్తి నింపేలా ఆయన చేసిన సేవలు ప్రశంసనీయమని కొనియాడారు. అవార్డు గ్రహీత ఐ.అర్ ఎస్ అధికారి నరసింహారెడ్డి మాట్లాడుతూ.. తమ సిబ్బంది ఆధ్వర్యంలో రాష్ట్రమంతటా నెలకొల్పిన స్వచ్ఛంద రక్తదాన శిబిరాల్లో 2023 లో 1440 యూనిట్లు 2024 లో 4100 యూనిట్ల రక్తాన్ని సేకరించడం జరిగిందని,ఆ కృషికి వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ మరియు జీనియస్ బుక్ ఆఫ్ రికార్డ్స్ తనకు గుర్తింపు కల్పించాయని తెలిపారు. ఇప్పుడు ఈ అవార్డు అందుకోవటం రక్తదాన సేకరణలో తన బాధ్యత మరింత పెరిగిందన్నారు. తలాసీ మియా రోగుల కోసం రక్తదానంపై ప్రజల్లో అవగాహన పెంచడంలో క్రియాశీలంగా వ్యవహరించామన్నారు. రెడ్ క్రాస్ సంస్థ ప్రధాన కార్యదర్శి ఎ. కె. పరీద మాట్లాడుతూ.. రక్తదానం మరియు సామాజిక సేవల్లో నరసింహారెడ్డి చేసిన అసాధారణ సేవలకు గుర్తింపుగా ఈ అవార్డు అందచేసా మన్నారు. కార్యక్రమంలో రెడ్ క్రాస్ సంస్థ ఉపాధ్యక్షులు పి. రామచంద్రరాజు, జి.ఎస్ టి అధికారులు ఎం.నాగరాజు, బి.రవికుమార్, చీదేళ్ళ ఈశ్వరరావు, అర్.పి.పి.కుమార్, గాదె శ్రీనివాసరెడ్డి, పూర్ణ సాయి, శాఖమూరి శ్రీనివాస్, బిల్లా ప్రశాంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నీట్-2025 ఫలితాలలో భాష్యం మెడెక్స్ విజయభేరి



**గుంటూరు సిటీ, మేజర్ న్యూస్ :**
నీట్-2025 ఫలితాలలో భాష్యం మెడెక్స్ విద్యార్థులు ఆలిండియా అత్యుత్తమ ర్యాంకులతో సంచలనం సృష్టించారని భాష్యం విద్యాసంస్థల ఛైర్మన్ భాష్యం రామకృష్ణ తెలిపారు. శనివారం ఈ సందర్భంగా విద్యార్థినీ, విద్యార్థులను భాష్యం మెయిన్ క్యాంపస్లో ఆయన అభినందించారు. చైర్మన్ రామకృష్ణ మాట్లాడుతూ వివిధ కేటగిరిలలో భాష్యం మెడెక్స్ విద్యార్థులు 3. విక్రాంత్ ఆలిండియా 9వ ర్యాంకు, ఎన్ మనస్విని ఆలిండియా 49వ ర్యాంకు, ఆర్. తరుణ్కుమార్ ఆలిండియా 51వ ర్యాంకు, షేక్ వసీమా ఆలిండియా 80వ ర్యాంకు, ఎస్.పి. జద్సన్ ఆలిండియా 108వ ర్యాంకు. పి. సంజన ఆలిండియా 182వ ర్యాంకుతో మొత్తం ఆరుగురు విద్యార్థులు ఆలిండియా 200 లోపు ర్యాంకులు సాధించడం అభినందనీయమన్నారు. కేవలం ఒక్క బ్రాంచి నుండే 145 మంది విద్యార్థులు ఫ్రీ మెడికల్ సీట్లు సాధించగల ర్యాంకులు పొందడం భాష్యంకే గర్వకారణమన్నారు. ప్రతి ముగ్గురు విద్యార్థుల్లో ఒక విద్యార్థి ఫ్రీ మెడికల్ సీటు సాధించడం వెనుక మెడిఎయిమ్స్ ఫౌండేషన్ కరిక్యులమే ముఖ్య కారణమన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినీ, విద్యార్థులను చైర్మన్ రామకృష్ణ. వైస్ చైర్మన్ హనుమంతరావు, మేనేజింగ్ డైరెక్టర్ సాకేత్ రాము అభినందించారు.

## రాజధాని మహిళలపై ఘోరంగా మాట్లాడిన సజ్జల రామకృష్ణారెడ్డి వెంటనే అరెస్టు చేయాలి



**గుంటూరు, మేజర్ న్యూస్**
తెలుగుదేశం పార్టీ జిల్లా బీసీ సెల్ అధికార ప్రతినిధి రాచకొండ లక్ష్మయ్య గుంటూరు లాడ్జి సెంటర్లు దగ్గర అమరావతి రాజధాని ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగినది ఈ సందర్భంగా లక్ష్మయ్య మాట్లాడుతూ రాజధాని అమరావతి కోసం రైతులు స్వచ్ఛందంగా 33 వేల ఎకరాలు ఇవ్వడం జరిగినది మాజీ శాఖల మంత్రి మాజీ సలహాదారుడు సజ్జల రామకృష్ణారెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడుతూ రాజధాని ఆడపడుచులని ఆ గౌరవంగా కించపరిచే విధంగా మాట్లాడటం జరిగినది తెలుగింటి ఆడపడుచులను సంకరజాతి అనే పదాన్ని వాడిన దుర్మార్గుడు సజ్జల రామకృష్ణారెడ్డి మాట్లాడిన దుర్మార్గమైన చర్య దీన్ని తీవ్రంగా ఖండిస్తూ అతన్ని వెంటనే అరెస్టు చేసి కఠినమైన చర్యలు తీసుకోవాలని ఈ ధర్నా సమర్థంగా పత్రిక పూర్వకంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి హెూం మంత్రి వంగలపూడి అనిత గారికి తెలియజేస్తున్నాను అని తెలుగుదేశం పార్టీ జిల్లా బీసీ సెల్ అధికార ప్రతినిధి లక్ష్మయ్య అన్నారు ఈ ధర్నా కార్యక్రమంలో పాల్గొన్న అమరావతి పర్యవేక్షణ అధ్యక్షులు గుజ్జర్లపూడి సురేష్ అమరావతి కార్యశరణ అధ్యక్షులు పువ్వాడ సతీష్ అమరావతి రాజధాని పర్యవేక్షణ అధ్యక్షులు ఆడిటర్ మల్లికార్జున రావు56 వ డివిజన్ ఇన్చార్జి నవీన్ 54వ డివిజన్ ఇన్చార్జి సింధు 53వ డివిజన్ కార్యదర్శి తిరుపతిరావు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# అభివృద్ధి జరగాలంటే టిడిపితోనే సాధ్యం

### - నర్సింగ్ విద్యార్థులకు బస్సు వితరణ కార్యక్రమంలో పెమ్మసాని



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో:**
ఇది కేవలం ఒక బస్సు అందజేత కాదు. 13 ఏళ్లుగా ఎదురుచూస్తున్న నర్సింగ్ విద్యార్థుల ఆశలకు రూపం. 2014-19 హయాంలో ఈ నర్సింగ్ కాలేజ్ భవనాన్ని కూడా టిడిపి నే నిర్మించింది. అభివృద్ధి చేయాలంటే టిడిపి తోనే సాధ్యమని మరోసారి నిరూపించింది." అని గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్స్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడారు. నర్సింగ్ విద్యార్థుల కోసం రూ. 33 లక్షల విలువైన బస్సును తులసి సీడ్స్ సంస్థ అధినేత తులసి రామ్ చంద్ర ప్రభు వితరణ చేయగా, ఆ బస్సును ఎమ్మెల్యే మహమ్మద్ నజీర్ అహ్మద్‌తో కలిసి పెమ్మసాని శనివారం నర్సింగ్ కాలేజీలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..." సేవాభావానికి నిదర్శనంగా నిలిచే ఈ దాతృత్వం ఎంతో మందికి మార్గదర్శకంగా మారుతుంది" అని అన్నారు.గుంటూరు నర్సింగ్ హాస్టల్ మరియు మెడికల్ కాలేజీ మధ్య నిత్య ప్రయాణం కోసం నర్సింగ్ విద్యార్థులకు ప్రత్యేకంగా రూపొందించిన 55 సీట్ల బస్సును తులసి రామచంద్ర ప్రభు ఆయన కుమారుడు యోగేష్ తమ వ్యక్తిగత నిధులతో అందించడాన్ని ఆయన హృదయపూర్వకంగా అభినందించారు. "హాస్పిటల్ డెవలప్‌మెంట్ సొసైటీ సమావేశంలో 'బస్సు



అవసరం ఉంది' అన్న మాట విన్న వెంటనే ముందుకు వచ్చి ఇంత అద్భుతమైన బస్సును అందించడం సామాన్య విషయం కాదు. ఇది వారి మనసులోని సేవా గుణానికి, విద్యార్థుల పట్ల ఉన్న మమకారానికి నిదర్శనం." ఆ బస్సులో విద్యార్థుల కోసం అందించిన సౌకర్యాల గురించి పెమ్మసాని గారు పేర్కొంటూ, "కంఫర్ట్ సీట్స్, హైట్ అడ్జస్టబుల్ స్పేస్, విద్యార్థుల భద్రతపై శ్రద్ధ - ఇవన్నీ చూసినప్పుడు తులసి అభిరుచి ఎంత ఉన్నతంగా ఉందో అర్థమవుతుంది," అని అన్నారు.ఈ బస్సు ద్వారా ప్రయాణించనున్న 230 మంది నర్సింగ్ విద్యార్థులు ం వీరిలో 200 మంది బిఎస్సి 30 మంది ఎమ్మెస్సీ చదువుతున్నట్లు కేంద్ర మంత్రి తెలిపారు. "నర్సులు రోగులకు అత్యంత దగ్గరగా ఉండే వారు. వారి సేవా తత్పరత వల్లనే రోగులకు భద్రత, భరోసా కలుగుతుంది. అలాంటి సేవారంగం వైపు అడుగులు వేస్తున్న ఈ విద్యార్థులకు ఇది ఎంతో ప్రేరణ నిచ్చే సంఘటనగా నిలుస్తుంది," అని వివరించారు. ఈ కార్యక్రమానికి హాజరైన తులసి రామచంద్ర ప్రభు , యోగేష్ , జీఎంసీ అధికారులు, అధ్యాపకులు, విద్యార్థులంతా దీనికి పునాది వేశారని, అందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తూ డా. పెమ్మసాని వివరించారు.

# డేటాను ఒకే ఫార్మాట్లో సమీకరించాలి

## - ఐఐటీ మద్రాస్‌లోని సీఎస్ఈ ప్రొఫెసర్ డాక్టర్ పీ.శ్రీనివాసకుమార్
## - విజ్ఞాన్స్ యూనివర్శిటీలో ఘనంగా ముగిసిన అంతర్జాతీయ కాన్ఫరెన్స్

**చేబ్రోలు, మేజర్ న్యూస్ :**

వివిధ వనరుల నుంచి వచ్చిన డేటాను ఒకే ఫార్మాట్లో సమీకరించడానికి ఆన్‌టాలజీలు ఉపయోగపడతాయని ఐఐటీ మద్రాస్‌లోని సీఎస్ఈ ప్రొఫెసర్ డాక్టర్ పీ.శ్రీనివాసకుమార్ అన్నారు. చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్శిటీలోని స్కూల్ ఆఫ్ కంప్యూటింగ్ అండ్ ఇన్ఫర్మాటిక్స్ విభాగంలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ ఆధ్వర్యంలో "సెకండ్ ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ ఆన్ నెట్‌వర్క్స్ అండ్ సాఫ్ట్ కంప్యూటింగ్" అనే అంశంపై మూడు రోజుల పాటు నిర్వహించిన అంతర్జాతీయ కాన్ఫరెన్స్‌ను శనివారం ఘనంగా ముగించారు. కార్యక్రమా నికి ముఖ్య అతిథిగా హాజరైన ఐఐటీ మద్రాస్‌లోని సీఎస్ఈ ప్రొఫెసర్ డాక్టర్ పీ.శ్రీనివాసకుమార్ మాట్లాడుతూ ఏఐ సిస్టమ్‌లు ఒక నిర్దిష్ట పరిసరంలో అర్థం చేసుకోవడం, నిర్ణయం తీసుకోవడం, లేదా సహాయపడే విధంగా రూపొందించడంలో ఆన్‌టాలజీలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ఏఐ సిస్టమ్‌లు సమాచారాన్ని అర్థం చేసుకునే విధంగా నిల్వ చేయాలంటే, ఆన్‌టాలజీలు అవసరమన్నారు. ఉదాహరణకు ఆరోగ్య రంగంలో 'రోగి', 'లక్షణం', 'ఔషధం' లాంటి భావనల మధ్య సంబంధాలుగా తెలియజేసారు. సాధారణ కీవర్డ్ సెర్చ్‌కు బదులుగా, అర్థాన్ని తెలుసుకొని ఫలితాలను ఇవ్వడంలో ఆన్‌టాలజీలు సహాయపడతాయన్నారు. భాషను అర్థం చేసుకోవడంలో %–% ముఖ్యంగా తర్జుమా, ప్రశ్నల సమాధానాలు, చాట్బాట్‌ల అభివృద్ధిలో ఆన్‌టాలజీలు ఉపయోగపడతాయని వెల్లడించారు. వాతావరణం, ట్రాఫిక్, విద్యుత్ వినియోగం వంటి డేటాను బుద్ధిమంతమైన విధంగా ప్రాసెస్ చేయడంలో కూడా ఆన్‌టాలజీలను వినియోగిస్తారన్నారు. కార్యక్రమానికి మరో ముఖ్య అతిథిగా హాజరైన జైపూర్‌లోని ఎంఎన్ఐటీ– సీఎస్ఈ డిపార్ట్‌మెంట్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ రమేష్‌బాబు బత్తుల మాట్లాడుతూ ఏఐ ఆధారిత వ్యవస్థలు బ్యాంకింగ్‌లో వినియోగదారుల ప్రవర్తనలను విశ్లేషించి అనుమానాస్పద కార్యకలాపాలను గుర్తించగలవన్నారు. ఏఐ, ముఖ్యంగా మిషన్ లెర్నింగ్ మోడల్స్, నెట్‌వర్క్‌లో జరిగే చట్టవిరుద్ధ చర్యలను ముందుగానే గుర్తించి అప్రమత్తం చేస్తాయని వెల్లడించారు. ఒక కంపెనీ లేదా సంస్థలో సాధారణ పనితీరు నుంచి భిన్నంగా ఉన్న కార్యకలాపాలను గుర్తించడంలో కూడా ఏఐ ముఖ్య పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. ఏఐ పాత డేటా ఆధారంగా భవిష్యత్తులో వచ్చే ముప్పులను కూడా ఊహించగలదని, ఇది సంస్థలకి ముందస్తుగా రక్షణ చర్యలు తీసుకునే అవకాశాన్ని ఇస్తుందన్నారు. పౌరుల భద్రతను పెంచేలా సీసీ కెమెరాలు, ట్రాఫిక్ మానిటరింగ్, ఎమర్జెన్సీ సేవలను మరింత సమర్థవంతంగా నడిపించడంలో ఏఐ కీలకపాత్ర పోషిస్తుందన్నారు. పేషెంట్ డేటాను రహస్యంగా ఉంచేందుకు ఏఐ ఆధారిత ఎన్‌క్రిప్షన్, యాక్సెస్ కంట్రోల్ మెథడ్స్ ఎంతగానో ఉపయోగపడతాయని తెలియజేసారు. అనంతరం ముఖ్య అతిథులను ఘనంగా సన్మానించారు.


ఐఐటీ మద్రాస్‌లోని సీఎస్ఈ ప్రొఫెసర్ డాక్టర్ పీ.శ్రీనివాసకుమార్

కార్యక్రమంలో ఎన్ఐటీ– సిల్‌చార్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ కే. సుగన్య దేవి, ఎన్ఐటీ వరంగల్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ యూఎస్ఎన్ రాజు, హైదరాబాద్‌లోని మైక్రోసాఫ్ట్ సీనియర్ సాఫ్ట్వేర్ ఇంజినీర్ ఆదిత్య సాలాది, యూనివర్శిటీలోని ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



## చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం

**మాచవరం, మేజర్ న్యూస్:**

మాచవరం మండలం టిడిపి పార్టీ , మాచవరం గ్రామ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ పార్టీ అధ్యక్షులు సయ్యద్ అబ్దుల్లా అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీటీసీ చల్లపల్లి నరసింహారావు మాట్లాడుతూ సూపర్ సిక్స్ లో భాగంగా తల్లికి వందనం ద్వారా విద్యార్థుల తల్లుల్లో ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఒక కుటుంబంలో ఎంతమంది పిల్లలు చదువుతుంటే ప్రతి ఒక్కరికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వ ద్వారా అందరికీ తల్లికి వందనం కార్యక్రమం ద్వారా పద మూడు వేల రూపాయలు అందజేయటం జరుగుతుందని ఆయన అన్నారు. ప్రియురాలు మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ కొల్లి కృష్ణమూర్తి మాట్లాడుతూ సంక్షేమ పథకాలు అందరికీ అందే విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చూడడం జరుగుతుందని ఆయన అన్నారు. మండల ఆర్యవైశ్య నాయకులు సీనియర్ టిడిపి నాయకులు చిటిప్రోలు నరసింహారావు మాట్లాడుతూ కులాల కతీతంగా మతాలకతీతంగా రాజకీయాలకతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరు సంక్షేమ పథకాలు అందించడమే సీఎం చంద్రబాబు నాయుడు ధ్యేయం మని ఆయన అన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు నియోజకవర్గ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు కు నియోజకవర్గంలోని తల్లికి వందనం పిల్లల తల్లిదండ్రులు ధన్యవాదాలు తెలుపుతున్నారని ఆయన ఆనందం వ్యక్తం చేశారు. మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కాసిమాల సేవిరి బాబు మాట్లాడుతూ సూపర్ సిక్స్ లోని అన్ని పథకాలు దపాలవారిగా అమలు చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. ముందుగా సీఎం చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం తల్లికి వందనం విద్యార్థులు చేశారు. ఈ కార్యక్రమంలో గురజాల నియోజకవర్గం ఎస్టీ సెల్ ఉపాధ్యక్షులు కావాటి కోటేశ్వరరావు, గుదే వెంకటేశ్వర్లు, పసుపులేటి పూర్ణయ్య, పుసులూరి రామయ్య, కుర్ర కోటయ్య, రాగిడి కోటి రత్నం, వంగర కోటేశ్వరరావు, గుండా వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

18 వసంతాల 'నేటి దినపత్రిక సూర్య' మహాయజ్ఞంలో
'నేటి దినపత్రిక సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో
అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను
అధిగమించింది. ఈ ప్రస్థానంలో
సూర్యాక్షరంతో మమేకమైన 'నేటి దినపత్రిక సూర్య'
కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు.
మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు,
శ్రేయోభిలాషులకు పేరుపేరునా
కృతజ్ఞతాభివందనాలు.

ప్రి... పి. బాలు (చిన కొండయ్య)
బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా.
సెల్ : 9705554777

## నేటి దినపత్రిక సూర్య కుటుంబ సభ్యులు

నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com

"నేటి దినపత్రి సూర్య" ను ఆదరిస్తున్న గుంటూరు, పల్నాడు జిల్లాల్లోని విశేష పాఠకులు, అధికారులు, రాజకీయ నాయకులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తున్నాం... ఏదైనా వార్తలు, ప్రకటనలు, యాడ్స్, క్లాసిఫైడ్స్, లీగల్ నోటీసులు ఇలాంటి ప్రకటనలను మా ఈ క్రింది పాత్రికేయులకు తెలియజేయగలరు. సరసమైన ధరలకు యాడ్స్ పబ్లిష్ చేయబడును. మా పత్రికలో పనిచేస్తున్న పాత్రికేయ బృందం.

| | | |
|---|---|---|
| పి. బాలు (చిన కొండయ్య)<br>బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా.<br>సెల్ : 9705554777 | జి.శ్రీనివాసరావు<br>గుంటూరు జిల్లా ఇన్‌చార్జి<br>సెల్ : 9959426987 | ఆర్.ధావుర్య నాయక్ (సూర్య ఆర్.డి.)<br>స్టాఫ్ రిపోర్టర్, గుంటూరు జిల్లా.<br>సెల్ : 8897455466 |
| ఎం.ఏడుకొండలు<br>సత్తెనపల్లి ఆర్.సి. ఇన్‌చార్జి<br>సెల్ : 9030880455 | జి.హిరణ్మాయి(కన్నల్)<br>నరసరావుపేట ఆర్‌సి ఇన్‌చార్జి<br>జిల్లా క్రైమ్ రిపోర్టర్ | చెట్టిపోగు కాశి<br>దాచేపల్లి రిపోర్టర్<br>సెల్ : 9963343327 |

| | | | |
|---|---|---|---|
| శేషగిరి రాజు<br>మాచర్ల ఆర్సీ ఇన్‌చార్జి<br>సెల్ : 8341408201 | వై.ఏసుబాబు<br>గురజాల ఆర్సీ ఇన్‌చార్జి<br>సెల్ : 9701250872 | బి.పూర్ణచంద్రరావు<br>సత్తెనపల్లి రిపోర్టర్<br>సెల్ : 9866246951 | చెవుల రంగారావు<br>మెడికల్ రిపోర్టర్, గుంటూరు<br>సెల్ : 9490544635 |
| యం.కృష్ణ<br>మంగళగిరి ఆర్‌సి ఇన్‌చార్జి<br>సెల్ : 9393309149 | వి.రవికుమార్<br>తెనాలి ఆర్‌సి ఇన్‌చార్జి<br>సెల్ : 99083 38200 | డి. చైతన్య<br>వినుకొండ ఆర్‌సి ఇన్‌చార్జి<br>సెల్ : 9381968453 | జి.ఏలియా<br>ముప్పాళ్ళ రిపోర్టర్<br>సెల్ : 9392231959 |
| వి.వెంకటరెడ్డి<br>బొల్లాపల్లి రిపోర్టర్<br>సెల్ : 80191 99991 | బి.సాంబశివరావు<br>రాజుపాలెం రిపోర్టర్<br>సెల్ : 9949382676 | రమేష్<br>దుగ్గిరాల రిపోర్టర్<br>సెల్ : 9866782780 | ఎస్.వెంకటేశ్వర్లు<br>పెదకాకాని రిపోర్టర్<br>సెల్ : 9948175840 |
| కె.నాగరాజు<br>రిపోర్టర్, గుంటూరు<br>సెల్ : 7799881000 | డి.రమేష్<br>ఈపూరు రిపోర్టర్<br>సెల్ : 9110734898 | పి.లక్ష్మీనారాయణ<br>నూజెండ్ల రిపోర్టర్<br>సెల్ : 9666474953 | ఎస్.కె. రవూఫ్<br>శావల్యాపురం రిపోర్టర్<br>సెల్ : 7989434737 |
| అక్కిరెడ్డి<br>నరసరావుపేట మెడికల్ రిపోర్టర్<br>సెల్ : 9849134987 | పి.మణికంఠ<br>మాచర్లటౌన్ రిపోర్టర్<br>సెల్ : 7013169885 | ఎస్.డి.మహబూబ్<br>మాచర్ల క్రైం రిపోర్టర్<br>సెల్ : 9989124898 | పి.వెంకటేశ్వర్లు<br>దుర్గి రిపోర్టర్<br>సెల్ : 8185815858 |
| టి.శ్రీకాంత్<br>వెల్దుర్తి రిపోర్టర్<br>సెల్ : 9912818723 | ఎస్.విజయభాస్కర్<br>గుంటూరు రిపోర్టర్<br>సెల్ : 9440822538 | షేక్ నాగూర్<br>నకరికల్లు రిపోర్టర్<br>సెల్ : 98489 26300 | ఎం.కోటేశ్వరరావు<br>మాచవరం రిపోర్టర్<br>సెల్ : 6303775169 |
| డి.మల్లికార్జునరావు<br>యడ్లపాడు రిపోర్టర్<br>సెల్ : 8309237441 | పి.ఆనంద్<br>వినుకొండ రూరల్ రిపోర్టర్<br>సెల్ : 8125125239 | నాగరాజు<br>మంగళగిరి టౌన్ రిపోర్టర్<br>సెల్ : 9032258913 | రమేష్<br>నరసరావుపేట రూరల్ రిపోర్టర్<br>సెల్ : 7075942600 |
| తేళ్ల రవీంద్రబాబు<br>గుంటూరు రిపోర్టర్<br>సెల్ : 7396234032 | | | |

"నేటి దినపత్రిక సూర్య"
ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యాలయం. 9/1, అరండల్‌పేట, గుంటూరు.